ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్; నాగేంద్ర సంపుటి : 01 | సంచిక : 243 | హైదరాబాద్ 12-12 - 2024 పేజీలు : 4 | వెల రూ.6/-

హార్డ్ వర్క్ కాదు... స్మార్ట్‌గా చేసేద్దాం..

- 2047 విజన్ సాధన కోసం పని చేద్దాం
- 20 కి పైగా కొత్తగా పాలసీలు తీసుకొచ్చాం
- గతంలో భూములను కబ్జా చేసేవారు
- ఇప్పుడు పోర్టులు సేజెలను కూడా అక్రమిస్తున్నారు
- రాష్ట్రంలో ఏ నేరం జరిగిన గంజాయి బ్యాక్ ఉంటుంది
- డ్రగ్స్ కట్టడికి సీరియస్ యాక్షన్ తీసుకోవాలి
- అధికారంలో ఇంకా వైసీపీ వాసనలు కనిపిస్తున్నాయి
- రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్ట వేద్దాం
- ఏపీ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి
- కలెక్టర్ ఆయా శాఖల ఉన్నతా ధికారులతో సీఎం భేటీ
- ప్రత్యేక సమావేశం
- నిర్వహించిన చంద్రబాబు

వెలగపూడి : హార్డ్ వర్క్ ముఖ్యం కాదని.. స్మార్ట్ వర్క్ కావాలని కలెక్టర్లను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఓటే దేశాన్ని కాపాడుతుందని, ప్రజాస్వామ్యం లేకపోతే నియంతృత్వం వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనకు ఆరు నెలలు పూర్తవుతున్న సందర్భంగా ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల సదస్సు నిర్వహించి 6 నెలల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తున్నారు. వివరాలు 2లో

గూగుల్ సెర్చ్ లో పవన్ కల్యాణ్ హవా

- ఏకంగా అయిదు స్థానంలో ఎపి ఉప ముఖ్యమంత్రి
- ఫస్ట్ ప్లేస్ లో వినేశ్ ఫొగాట్
- రెండోస్థానంలో బీహార్ సీఎం నితీశ్ కుమార్
- నాలుగో స్థానంలో హార్దిక్ పాండ్యా
- ఐదో స్థానంలో పవన్ కల్యాణ్
- మోడల్ పూనం పాండేకు ఏడోస్థానం

హైదరాబాద్ : రాజకీయ రంగంలోకి ప్రవేశించి తొలిసారే సత్తా చాటిన ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ గురించి ఈ ఏడాది గూగుల్‌లో తెగ వెతికేశారట. ఈ మేరకు గూగుల్ 'ఇయర్ ఇన్ సెర్చ్ 2024' రిపోర్టు వెల్లడించింది . ఆమె కాంగ్రెస్‌లో చేరి ఇటీవల జరిగిన ఎన్నికల్లో హర్యానాలోని జులానా స్థానం నుంచి పోటీ చేసిన విజయం సాధించారు.

రైల్వే సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ: రైల్వే బోర్డు పనితీరును మెరుగుపరచేందుకు ఉద్దేశించిన రైల్వే (సవరణ) బిల్లు-2024కు లోక్‌సభ బుధవారంనాడు ఆమోదం తెలిపింది.

అధికారులకు పవన్ స్ట్రాంగ్ వార్నింగ్..

అమరావతి: అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారం జరిగిన ఏపీ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ స్మగ్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆఖరికి పెట్రోల్‌లో కూడా కల్తీ పెరిగిపోతోందని, స్వయానా మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి సీజ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. వివరాలు 2లో

కాంగ్రెస్ కు ప్రాంతీయశక్తులు దూరం

కాంగ్రెస్ కు ప్రాంతీయశక్తులు దూరం మమతకు ఇండియా కూటమిలో పెరుగుతున్న మద్దతు దేశానికి దశాబ్దాల పాటు నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ నేడు ప్రాంతీయ పార్టీలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. దీనికి ప్రధాన కారణం ఆపార్టీ అనుసరిస్తున్న పార్టీ విధానాలే. ఒక జాతీయ పార్టీగా ఆపార్టీకి వివిధ అంశాలపై వాళ్ల పార్టీలోనే ద్వంద్వ విధానాలు ఉన్నాయి. వివరాలు 2లో

ఏపీ పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల!

ఇంటర్నెట్ డెస్క్: ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 17 నుంచి 31 వరకూ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

రేషన్ బియ్యం మాయం పేర్ని నాని సతీమణిపై కేసు నమోదు

మచిలీపట్నం :ఫుడ్ కార్పోరేషన్ గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన ఘటనలో 2లో

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెనుక చంద్రబాబు కృషి ఉంది: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

హార్డ్ వర్క్ ముఖ్యం కాదు.. స్మార్ట్ వర్క్ కావాలి.. కలెక్టర్లకు చంద్రబాబు దిశానిర్దేశం

2047 విజన్ సాధన కోసం పని చేద్దాం
20 కి పైగా కొత్తగా పాలసీలు తీసుకొచ్చాం
గతంలో భూములను కబ్జా చేసేవారు
ఇప్పుడు పోర్టులు సేజెలను కూడా అక్రమిస్తున్నారు
రాష్ట్రంలో ఏ నేరం జరిగిన గంజాయి బ్యాక్ ఉంటుంది
డ్రగ్స్ కట్టడికి సీరియస్ యాక్షన్ తీసుకోవాలి
అధికారంలో ఇంకా వైసీపీ వాసనలు కనిపిస్తున్నాయి
రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్ట వేద్దాం
ఏపీ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి
కలెక్టర్ ఆయా శాఖల ఉన్నతా ధికారులతో సీఎం భేటీ
ప్రత్యేక సమావేశం నిర్వహించిన చంద్రబాబు

వెలగపూడి : హార్డ్ వర్క్ ముఖ్యం కాదని.. స్మార్ట్ వర్క్ కావాలని కలెక్టర్లను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఓటే దేశాన్ని కాపాడుతుందని, ప్రజాస్వామ్యం లేకపోతే నియంతృత్వం వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనకు ఆరు నెలలు పూర్తవుతున్న సందర్భంగా ఇవాళ ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల సదస్సు నిర్వహించి 6 నెలల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తున్నారు. 26జిల్లాల కలెక్టర్లు, 40శాఖల అధిపతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇది రెండో కలెక్టర్ల కాన్ఫరెన్స్.

ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ%ొ% విధ్వంసక పాలన తర్వాత ఏపీలో పునర్నిర్మాణం జరుగుతోందని, ప్రభుత్వ విజన్, డైరెక్షన్ కలెక్టర్లకు తెలియజేయడం ఈసమావేశం ముఖ్య ఉద్దేశమన్నారు. నాశనం జరిగాక దాన్నితిరిగి నిర్మించినప్పుడు, హార్డ్ వర్కు అవసరం అవుతుందన్నారు. క్రైసిస్‌లోనే అవకాశాలు ఉంటాయని.. దాన్ని తాను నమ్ముతానన్నారు.. ఎన్నికల కంటే ముందు తమకు ఓ అనుభవం ఉందని సీఎం అన్నారు. అయిదేళ్ళ తరువాత ఇండియాలో తప్పు చేసిన వారిని ఇంటికి పంపుతుందని, ఓటే ఈ దేశాన్ని కాపాడుతోందని అంటూ ప్రజాస్వామ్యంలో కరెప్షన్ జరగనప్పుడు నియంతలు పుడతారన్నారు.

అత్యధిక పింఛన్ లు ఇస్తున్న రాష్ట్రం ..

దేశంలో ఎక్కువ పింఛన్ ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశే అని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో ఒకటో తారీఖున జీతాలు రాలేదని%ొ% ఇప్పుడు ఒకటో తారీఖునే జీతాలు, పెన్షన్‌లు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో తాము ఇస్తున్న పింఛన్‌లో సగం కూడా ఇవ్వడం లేదన్నారు. వచ్చే ఏడాది స్కూళ్ల ప్రారంభం నాటికి టీచర్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. దీపం-2 పథకం కింద 40 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు. సంక్రాంతి నాటికి ఆర్ అండ్ బీ రోడ్లపై గుంతలు ఉండకూడదని కలెక్టర్ల సదస్సులో సీఎం ఆదేశించారు. మంత్రి నారా లోకేష్ కృషి వల్లే విశాఖకు గూగుల్ వచ్చిందని అన్నారు. గూగుల్‌తో ఎంవోయూ వల్ల వైజాగ్‌లో ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కసి కోపం ఉన్నా..

గతంలో అనేక తప్పులు జరిగాయని, తనకు కోపం, కసి ఉందని.. అయితే తొందరపడకుండా ముందుకు వెళ్ళాలని అన్నారు. రాష్ట్రం బ్రాండ్ అయిదేళ్ళలో దెబ్బతిన్నదని నమ్మకం పోయిందని, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చామని.. ఎవరయితే ల్యాండ్‌ను గ్రాబ్ చేసారో వారే దాన్ని ప్రూ చేసుకోవాలని చంద్రబాబు అన్నారు.

ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయి..

ఇంకా వైఎస్సార్‌సీపీ వాసనలు పనిచేస్తున్నాయని, కేంద్రం ఇచ్చిన డబ్బులు డైవర్ట్ చేసారని.. వాటికి యూసి ఇచ్చి డబ్బులు తెస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ రాజధాని అమరావతిని సెట్ చేశామని, కేంద్రం రూ. 15 వేల కోట్లు ఇచ్చిందని, బయటనుండి రూ. 16 వేల కోట్లు తెస్తున్నామని తెలిపారు. అమరావతికి రూ.31 వేల కోట్లు మొబలైజ్ చేశామని, ఫైనల్‌గా తోలిదశకు రూ.50 వేల కట్లు కావాలన్నారు. పెన్షన్‌ను 3 నెలలు పాటు క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నామని, దేశంలోనే ఎక్కు వ పెన్షన్‌లు ఇచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమేనని అన్నారు. రూ. 33 వేల కోట్ల పించన్లు ఇస్తున్నామని, దీపం 2 కింద 40 లక్షల మందికి సొమ్ములు చెల్లించామని సీఎం చంద్రబాబు తెలిపారు.

రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్ట..

అయిదేళ్లలో నాశనం అయిన రోడ్లు అన్ని పాత్ హెూల్ ఫ్రీగా చేస్తున్నామని, రాష్ట్రంలో రేషన్ బియ్యం మాఫియాకు అడ్డుకట్టపడాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఏ నేరం జరిగినా దాని వెనుక గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లు ఉన్నట్టు వెలుగులోకి వస్తోందన్నారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా కట్టడికి అంతా కలిసి పనిచేయాల్సిందేనని, జిల్లాల్లో ఈ మాఫియాను కూకటి వేళ్లను పెకిలించేయాలని కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు. గతంలో భూముల్ని మాత్రమే కబ్జా చేసేవాళ్లు, ఇప్పుడు పోర్టులు, సెజ్‌లను కూడా కబ్జా చేసేస్తున్నారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇలాంటి అక్రమాలను అడ్డుకునేందుకే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అందుకే తీసుకువచ్చామన్నారు. 2047 విజన్ సాధన కోసమే రాష్ట్రంలో 20కి పైగా పాలసీలను తీసుకువచ్చామని, రాష్ట్రస్థాయితో పాటు జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఈ విజన్ ప్లాన్ అమలు కావాలిన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అమరావతిని 31 వేల కోట్ల రూపాయల మేర నిధులతో నిర్మాణం చేపట్టబోతున్నామని, 2027కు పోలవరం పూర్తి చేసేందుకు గడువు నిర్దేశించుకుని ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు 16 వేల పైచిలుకు టీచర్ పోస్టుల భర్తీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

ఏకంగా అయిదు స్థానంలో ఎపి ఉప ముఖ్యమంత్రి
ఫస్ట్ ప్లేస్ లో వినేశ్ ఫొగాట్
రెండోస్థానంలో బీహార్ సీఎం నితీశ్ కుమార్
నాలుగో స్థానంలో హార్దిక్ పాండ్యా
ఐదో స్థానంలో పవన్ కల్యాణ్
మోడల్ పూనం పాండేకు ఏడోస్థానం

హైదరాబాద్ : రాజకీయ రంగంలోకి ప్రవేశించి తొలిసారే సత్తా చాటిన ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ గురించి ఈ ఏడాది గూగుల్‌లో తెగ వెతికేశారట. ఈ మేరకు గూగుల్ 'ఇయర్ ఇన్ సెర్చ్ 2024' రిపోర్టు వెల్లడించింది . ఆమె కాంగ్రెస్‌లో చేరి ఇటీవల జరిగిన ఎన్నికల్లో హర్యానాలోని జులానా స్థానం నుంచి పోటీ చేసిన విజయం సాధించారు. ఈ నేపథ్యంలో ఆమె గురించి తెలుసుకోవాలన్న ఉత్సుకతతో ఎక్కువమంది గూగుల్‌లో ఫొగాట్ గురించి సెర్చ్ చేశారు. దీంతో ఆమెకు మొదటి స్థానం దక్కింది.

ఇక, గూగుల్‌లో అత్యధికమంది వెతికిన వారిలో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ రెండోస్థానంలో ఉన్నారు. ఎన్నికలకు ముందు బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏతో నితీశ్ కుమార్ మళ్లీ చేతులు కలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆయన పార్టీ జేడీయూ 12 స్థానాలు సాధించి కేంద్రంలోని కూటమి ప్రభుత్వంలో కీలకంగా మారింది. ఆ తర్వాతి స్థానంలో లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్ మూడో స్థానంలో నిలిచారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంలో చిరాగ్ పాశ్వాన్ ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉన్నారు.

ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలు చేపట్టిన టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా నాలుగో స్థానంలో నిలిచాడు. జూన్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో పాండ్యా చివరి ఓవర్ వేసి భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఐదో స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా శశాంక్ సింగ్ (క్రికెటర్), పూనం పాండే (మోడల్), రాధిక మర్చంట్ (వ్యాపారవేత్త), అభిషేక్ శర్మ (క్రికెటర్), లక్ష్య సేన్ (బ్యాడ్మింటన్ ఆటగాడు) ఉన్నారు.

అధికారులకు పవన్ స్ట్రాంగ్ వార్నింగ్..

అమరావతి: అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారం జరిగిన ఏపీ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ స్మగ్లింగ్‌పై విజిలెన్స్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆఖరికి పెట్రోల్‌లో కూడా కల్తీ పెరిగిపోతోందని, స్వయానా మంత్రి నాదెండ్ర మనోహర్ వెళ్లి సీజ్ చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు.

అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఇలాంటి కల్తీలపై చర్యలు తీసుకోవాలని, లేదంటే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను స్ట్రీమ్ లైన్ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇన్నేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం 10 లక్షల కోట్ల అప్పులు పాలైందని, అధికారులకు కనీసం జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు డైనమిక్ లీడర్ షిప్‌లో ఏపీలో సుస్థిర పాలనను అందిచేందుకు అంతా సహకారం అందించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

రేషన్ బియ్యం మాయం పేర్ని నాని సతీమణిపై కేసు నమోదు

మచిలీపట్నం :ఫుడ్ కార్పోరేషన్ గోడౌన్ నుంచి రేషన్ బియ్యం మాయమైన ఘటనలో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. కృష్ణాజిల్లా పౌరసరఫరాల కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజన్ కోటి రెడ్డి ఫిర్యాదు మేరకు బందరు తాలుక పోలీస్ స్టేషన్‌లో పేర్ని జయసుధపై పోలీసులు కేసు నమోదు చేశారు.

వివరాలలోకి వెళితే గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బందరు మండలం పొట్లపాలెంలో తన సతీమణి జయసుధ పేరిట పేర్నినాని గోడౌన్‌ను నిర్మించారు. దీనిని పౌర సరఫరాల శాఖకు బఫర్ గోడౌన్‌గా ఆయన అద్దెకు ఇచ్చారు. అయితే వార్షిక తనిఖీల్లో భాగంగా పది రోజుల క్రితం ఈ గోడౌన్‌ను పౌర సరఫరాల శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు.

ఈ తనిఖీల్లో భాగంగా గోడౌన్‌లో నిల్వ ఉన్న సరుకులో తీవ్ర వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు ఈ సందర్భంగా గుర్తించారు. ఆ క్రమంలో 185 టన్నుల పీడీఎఫ్ బియ్యం మాయమైనట్టు పౌరసరఫరాల ఉన్నతాధికారులు గమనించారు. ఇదే విషయాన్ని పోలీసులకు చేసిన ఫిర్యాదులో కోటిరెడ్డి స్పష్టం చేశారు. అలాగే పేర్ని నాని సతీమణి జయసుధతోపాటు గోడౌన్ మేనేజర్ మానస తేజపై సైతం పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారి కోటిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అయితే ఈ వ్యవహారంపై పేర్ని నానితోపాటు ఆయన భార్య స్పందించారు. వేబ్రిడ్జ్ సరిగ్గా పని చేయక పోవడం వల్లే సరుకు నిల్వలో షార్టేజ్ వచ్చిందని పౌర సరఫరాల ఉన్నతాధికారులకు పేర్ని నాని సతీమణి జయసుధ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె లేఖ రాశారు. షార్టేజ్ అయిన ధాన్యానికి తగిన పరిహారం చెల్లిస్తామని కూడా ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ కు ప్రాంతీయశక్తులు దూరం

కాంగ్రెస్ కు ప్రాంతీయశక్తులు దూరం
మమతకు ఇండియా కూటమిలో పెరుగుతున్న మద్దతు

దేశానికి దశాబ్దాల పాటు నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ నేడు ప్రాంతీయ పార్టీలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. దీనికి ప్రధాన కారణం ఆపార్టీ అనుసరిస్తున్న పార్టీ విధానాలే. ఒక జాతీయ పార్టీగా ఆపార్టీకి వివిధ అంశాలపై వాళ్ల పార్టీలోనే ద్వంద్వ విధానాలు ఉన్నాయి. ముఖ్యంగా అదానీ వ్యవహారం పార్లమెంటు శీతాకాల సమావేశాలను కుదిపేస్తున్నది. అదానీ అంశంపై చర్చకు పట్టుబడుతున్న ఇండియా కూటమి నిరసనలతో పార్లమెంటు వారం రోజులుగా వాయిదా పడుతున్నది. అయితే జాతీయస్థాయిలో ఆపార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అదానీ-మోడీ బంధంపై రోజుకో నిరసన తెలుపుతుంటే ఆపార్టీ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో మాత్రం అదానీతో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నారు. ఎన్డీఏ కూటమిని ఎదుర్కోవడం అనేకంటే బీజేపీని ఢీ కొట్టడమే అంటే కరెక్టుగా ఉంటుంది. ఎందుకంటే 2014, 2019లో ఆ పార్టీ సొంతంగా ప్రభుత్వ ఏర్పాటునకు కావాల్సిన మెజారిటీ మార్క్ దాటింది. తాజా ఎన్నికల్లో ఆపార్టీ 230 సీట్లకు పరిమితమైంది అంటే వివిధ రాష్ట్రాల్లో ఆశించిన సీట్లు తగ్గడానికి కారణం ఆయా రాష్ట్రాల్లో (యూపీ, మహారాష్ట్ర) వంటి రాష్ట్రాల్లో ప్రాంతీయపార్టీలు నిలువరించాయి. అందుకే మోడీ3.0 సర్కార్ సర్కార్ ను నిలబెట్టింది ప్రాంతీయపార్టీలే.

భారత మారిటైమ్ గేట్ వే గా ఏపీ

వెలగపూడి : 2024-29 ఏపీ మారిటైమ్ విడుదల చేసింది ప్రభుత్వం.. మారిటైమ్ పాలసీ అమలుకు ఏపీ మారిటైమ్ బోర్డును నోడల్ ఏజెన్సీగా నియమిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.

ఐఅండ్ ఐ శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ రాష్ట్రంలో పోర్టు అధారిత అభివృద్ధి, పారిశ్రామిక ప్రాజెక్టులు, షిప్ బిల్డింగ్ క్లస్టర్లు, లాజిస్టిక్స్ ఇతర మారిటైమ్ సేవలు అందించేలా నూతన విధానం రూపొందించింది ప్రభుత్వం. ఏపీ మారిటైమ్ విజన్ ను ఆవిష్కరించడంతో పాటు భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేలా కొత్త విధానం తయారు చేసింది ప్రభుత్వం.

సుదీర్ఘమైన తీర ప్రాంతం.. వ్యూహాత్మకంగా అనువైన ప్రాంతాన్ని పోర్టులు, ఇతర ప్రాజెక్టుల అభివృద్ధికి వినియోగించేలా విధాన రూపకల్పన చేశారు. 2030 నాటికి భారత మారిటైమ్ గేట్ వే గా ఏపీని మార్చేందుకు వీలుగా కార్యచరణ రూపొందించారు.

ప్రపంచ స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాలు కల్పించేలా విధానాన్ని తయారు చేసింది ప్రభుత్వం. కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాలను పెంపొందించేలా మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రైల్వే సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ: రైల్వే బోర్డు పనితీరును మెరుగుపరచేందుకు ఉద్దేశించిన రైల్వే (సవరణ) బిల్లు-2024కు లోక్‌సభ బుధవారంనాడు ఆమోదం తెలిపింది. ఈ బిల్లు సుదీర్ఘ చర్చ అనంతరం మూజువాణి ఓటుతో సభామోదం పొందింది. బిల్లుపై చర్చ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ (%ూంష్ట్రఅఅఅ ఖుఅంష్ట్రఅఖుఇ%) మాట్లాడుతూ, రైల్వేలను ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వ ఎజెండాలో లేదని వివరించారు. బిల్లు సవరణతో రైల్వేలు ప్రైవేటుపరం అవుతాయంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కొట్టివేశారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించవద్దని కోరారు. రైల్వే రంగాన్ని మరింత మెరుగుపరచడానికి, బోర్డు స్వతంత్రతను పెంపొందించేందుకు రైల్వే సవరణ బిల్లు తెచ్చామని చెప్పారు.

"కొద్ది మంది సభ్యులు తాజా సవరణ బిల్లుతో రైల్వేలు ప్రైవేటుపరం అవుతాయని చెబుతున్నారు. ఇది తప్పుదారి పట్టించే ప్రయత్నమే. దయచేసి అలాంటివి చేయవద్దని కోరుతున్నాను. రాజ్యాంగం విషయంలోనూ ఇలాంటి తప్పుడు అభియోగాలు చేసి విఫలమయ్యారు" అని అశ్విన్ వైష్ణవ్ అన్నారు. రైల్వేలను ఆధునీకరించడం, పటిష్టం చేయడం ప్రభుత్వ ఉద్దేశమని, రైల్వేల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని చెప్పారు. రైల్వే ట్రాక్, రైళ్లు, లెవెల్ క్రాసింగ్‌ను మరింత మెరుగుపరచడంతో పాటు ట్రాక్ సమస్యలపై నూతన టెక్నాలజీ ఉపయోగిస్తున్నామని చెప్పారు.

రైల్వే సవరణ బిల్లుతో రైల్వే బోర్డు మరిన్ని స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలుగుతుందని, ఓవరాల్ ఎఫిషియన్స్, రెస్పాన్సివ్‌నెస్ మెరుగపరచేందుకు అవసరమైన చర్యలు తీసుకునే వీలుంటుందని మంత్రి చెప్పారు. గ్లోబల్ ప్రమాణాలతో అద్భుతమైన సేవలు అందించగలుగుతుందని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెనుక చంద్రబాబు కృషి ఉంది: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల కాన్సెప్ట్ వెనుక చంద్రబాబు ఉన్నారని వెల్లడి

చంద్రబాబు దార్శనికత వల్లే శంషాబాద్ విమానాశ్రయం సాధ్యమైందని వ్యాఖ్యవిమానాశ్రయం అంటే రవాణా సౌకర్యమే కాదు... ఉపాధి మార్గం కూడా అన్న కేంద్రమంత్రిహైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెనుక ఏపీ సీఎం చంద్రబాబు కృషి ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అప్పట్లో 5 వేల ఎకరాల భూసేకరణ అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టుల కాన్సెప్ట్ వెనుక చంద్రబాబు ఉన్నారని తెలిపారు. ఆయన దార్శనికత వల్లే శంషాబాద్ విమానాశ్రయం సాధ్యమైందన్నారు. దేశాభివృద్ధిని నడిపించేది ఐటీ రంగమే అని చంద్రబాబు ఇప్పటికీ నమ్ముతారన్నారు.

శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విమానాశ్రయాల నిర్వహణలో సరికొత్త సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. దేశంలోని 24 విమానాశ్రయాల్లో డిజియాత్ర టెక్నాలజీని వాడుతున్నామన్నారు. డేటా ఎనలిటిక్స్‌ను ఉపయోగించి మరింత మెరుగైన సేవలను అందిస్తామన్నారు. విమానాశ్రయం అంటే కేవలం రవాణా సౌకర్యం మాత్రమే కాదన్నారు. విమానాశ్రయం ఉపాధి మార్గం... సాంస్కృతిక కేంద్రం కూడా అన్నారు.ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపు చూస్తోందన్నారు. వరంగల్, భోగాపురం ఎయిర్ పోర్టులను పూర్తి చేయాల్సి ఉందన్నారు. భోగాపురం విమానాశ్రయం 2026 జూన్ కల్లా పూర్తవుతుందన్నారు. మరో ఐదేళ్లలో 50 విమానాశ్రయాలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

ఏపీ పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల!

ఇంటర్నెట్ డెస్క్: ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 17 నుంచి 31 వరకూ పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గేలా రోజు విడిచి రోజు పరీక్షలు ఉండేలా షెడ్యూల్ ఖరారు చేసినట్టు మంత్రి పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

17 తేదీన మొదటి లాంగ్వేజ్ పరీక్ష
19 తేదీన రెండో లాంగ్వేజి పరీక్ష
21 తేదీన ఇంగ్లీష్ పరీక్ష
24 తేదీన గణితం పరీక్ష
26 తేదీన భౌతిక శాస్త్రం పరీక్ష
28 తేదీన బయాలజీ పరీక్ష
29 తేదీన ఓకేషనల్ పరీక్ష
31 తేదీన సోషల్ స్టడీస్ పరీక్ష

కేంద్ర వినియోగదారుల విద్య , రక్షణ నిధి జాతీయ సమావేశానికి డాక్టర్ బత్తుల సంజీవరాయుడుకు ఆహ్వానం

పాములపాడు డిసెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్

న్యూఢిల్లీలోని కేంద్ర టెలి కమ్యూనికేషన్ వినియోగదారుల విద్య , రక్షణ నిధి నిర్వహించుచున్న జాతీయ సమావేశానికి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు ఈనెల 20వ తేదీన హాజరుకానున్నారు . దక్షిణ భారతదేశ కమిటీ మెంబర్ గా జాతీయ సమావేశంలో చర్చించే పలు కీలక అంశాలపై మాట్లాడనున్నారు. భారతదేశంలో టెలికం మొబైల్ రంగంలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు ప్రజా చైతన్య కార్యక్రమాల ద్వారా అంకితభావంతో కృషి చేయుచున్నారు , రాష్ట్రంలోని స్వచ్ఛంద సేవా సంస్థలు , యువజన సంఘాలు, ప్రజాసంఘాలు మొదలగు ఈయన సేవలను అభినందిస్తున్నారు.

నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో కౌమార బాలికలకు అవగాహన సదస్సు

నంద్యాల డిసెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్):

నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కౌమార బాలికల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ నెరవాటి అరుణకుమారి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో రుతుక్రమంలో పాటించవలసిన పరిశుభ్రత విధానాలు,రుతుక్రమంలో వచ్చే ఇబ్బందులు, గుడ్ టచ్, బాడ్ టచ్ (మంచి స్పర్శ, చెడు స్పర్శ)లను గుర్తించడం, రక్తహీనతకు లోను కాకుండా తీసుకోవలసిన చర్యల గురించి సదస్సులో పాల్గొన్న 400 మంది బాలికలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ అరుణ కుమారి, మిషన్ పింక్ హెల్త్ కార్యదర్శి డాక్టర్ సుసుమ, డాక్టర్ అనూష గింజుపల్లి, డాక్టర్ శ్రీవాణి సంపత్ పాల్గొని ప్రసంగించారు.

అన్నదాతకి అండగా వైయస్ఆర్‌సీపీ

వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి పాణ్యం మరియు గడివేముల మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు.

పాణ్యం రిపబ్లిక్ న్యూస్ 11 డిసెంబర్

గడివేముల మండల నాయకులతో సమావేశం ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం చేతగానితనంతో మద్దతు ధర అందక అల్లాడుతున్న అన్నదాతకి అండగా నిలిచేందుకు కదిలి వస్తున్న వైయస్ఆర్‌సీపీ

కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ. ఈనెల డిసెంబరు 13న రైతుల కోసం.. రైతులతో కలిసి ఉదయానంద హోటల్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు రైతులు,నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి,అన్నారు.ఈ కార్యక్రమంలో పాణ్యం మరియు గడివేముల మండలాల నాయకులు,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ ఏవో పవన్ కుమార్.

వెలుగోడు డిసెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్

వెలుగోడు మండలంలోని మోత్కూరు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల కొరకు నోటిఫికేషన్ ను ఎలక్షన్ ఆఫీసర్ ఏవో పవన్ కుమార్ విడుదల చేశారు. వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి ఉత్తర్వుల మేరకు మండలంలోని అన్ని నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు 14వ తారీఖున ఎన్నిక నిర్వహిస్తున్నామని, వాటికి సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ గ్రామ సచివాలయందు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 14వ తారీఖున ఉదయం ఎనిమిది గంటలకు ఎంపీపీ స్కూల్ మోత్కూరు నందు నిర్వహించే నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల్లో రైతులు వారి యొక్క గుర్తింపు కార్డుతో తమ ఓటును వినియోగించు కోవాలని కోరారు. నీటి వినియోగదారుల సంఘం ఎన్నికల్లో ఏకాభిప్రాయం ద్వారా ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుడు ఎంపిక అయితే ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రకటించే ప్రోత్సాహక మంజూరుతో ప్రాదేశిక నియోజకవర్గం ప్రోత్సాహ పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పవన్ కుమార్ కిషోర్ కుమార్ రెడ్డి నరసింహారెడ్డి, యువ నాయకులు సుధాకర్ రెడ్డి గ్రామ సచివాలయ సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.

ఆయుష్ ఉచిత యోగ శిక్షణా తరగతులు ప్రారంభం

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

నంద్యాల డిసెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్):

పట్టణంలోని శ్రీనివాస్ నగర్ మున్సిపల్ పార్క్ లో గల ఆయుష్ యోగ కేంద్రం నందు 13.12.2024 శుక్రవారం నుండి 1%ర్% బ్యాచ్ ఉదయం 5:20 నుండి 6:40 వరకు,2%అ౨% బ్యాచ్ 6:45 నుండి 7:45 వరకు ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభమగునని నిర్వాహకులు ఖండే ఆనంద్ గురూజీ తెలిపారు.

ఈ సందర్భంగా ఆనంద్ గురూజీ మాట్లాడుతూ, ఈ శిక్షణాకాలంలో సూర్య నమస్కారములు, విభాగ, ముద్ర ప్రాణాయామములు, ఆసనములు, క్రియలు, ఎక్సర్సైజులు, ధ్యానము నేర్పబడును అని తెలిపారు.

గ్యాస్ ట్రబుల్, అల్సర్, అసిడిటీ ,మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, అరికాళ్ళ మంటలు,నొప్పులు, సైనస్ సమస్య, బ్యాక్ పెయిన్, బిపి, షుగర్, ఒబిసిటీ ఇలా అనేక రకాల సమస్యలతో హాజరైన వారిని, వారి వారి సమస్యలు తెలుసుకుని మూడు లేక నాలుగు భాగాలుగా విభజించి వారికి తగ్గ ఆసనాలు, క్రియలు అనుభవజ్ఞులైన మాస్టర్లను ఏర్పాటు చేసి చేపించబడును అన్నారు.

యోగాతో పాటు జిమ్ ,మసాజ్ , స్టీమ్ బాత్,ఆక్యుప్రెజర్ కూడా ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు,

దీర్ఘకాలికంగా అన్ని రకాల జబ్బులతో మరియు ఒబేసిటీతో బాధపడుతున్న వారికి శరీరం ప్రక్షాళన కొరకు ప్రకృతి సిద్ధమైన పళ్ళ రసాలు, కూరగాయల రసాలు, మొలకెత్తిన గింజలు, కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్ మొదలగునవి రుచిగా శుచిగా, పోషక విలువలునశించకుండా అందించబడునని తెలిపారు.

ఉదాహరణకు గ్యాస్, ట్రబుల్, అల్సరు, అసిడిటీతో బాధపడేవారికి జలదౌతిక్రియ... సైనస్, బ్లాక్ ట్యాన్,మంగు సమస్య ఉన్నవారికి జలనేతి, సూత్రనేతి క్రియ ....,మలబద్ధకము, పైల్స్, ఫిస్టులా, ఫిషర్స్ సమస్య ఉన్నవారికి శంఖ ప్రక్ష్యాల్నక్రియ, చర్మవ్యాధులకు వస్త్రదౌతి క్రియ, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ధ్యానంలో పట్టు సాధించుటకు త్రాటకము ఇలా అన్ని రకాలక్రియలతోపాటు ప్రాణాయామము, ఆసనాలు వారి వారి సమస్యలు తెలుసుకుని నివారణ కొరకు అన్ని విధాల ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు.

క్రింద కూర్చోలేని వారికి బల్లలు, కుర్చీలు ఏర్పాటు చేయడమైనది తెలిపారు.

హాజరైన సభ్యులకు వారి సమస్యను తెలుసుకుని వైద్య పరీక్షలు నిర్వహించి శిక్షణ ఇవ్వబడునన్నారు,ఈ శిక్షణకాలంలో ఆసక్తి ఉన్నవారికి కోలాటం, చెక్కభజన, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆనందలహరి మొదలగునవి కూడా నేర్పబడును అని తెలిపారు.

ఈ శిక్షణాకాలంలో సంపూర్ణ ఆరోగ్యంగా జీవించుటకు నీటి నియమాలు, ఆహార నియమాలు మొదలగునవి తెలుపుతూ సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతయుతంగా జీవించుటకు వ్యక్తిత్వ వికాస యోగ శిక్షణను కూడా ఇవ్వడం

జరుగుతుందని తెలిపారు.

పేరు నమోదు చేసుకొనుటకు మరియు మరిన్ని వివరములు కొరకు 9989983673,9704019363 కు ఫోన్ చేయగలరు

నంద్యాల , చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ కూడా కుటుంబ సమేతంగా హాజరై సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు శిక్షణకు హాజరు కాదల్చినవారు వస్తున్నప్పుడు యోగ మ్యాట్ ,వాటర్ బాటిల్, పెన్ను నోట్ బుక్ తీసుకొని ఐదు నిమిషాలు ముందుగా హాజరు కావలసిందిగా కోరారు

పెత్తందార్లం కాదు.. ప్రజాసేవకులం

'పీపుల్ ఫస్ట్' మన విధానం

హెల్తీ, వెల్తీ, హ్యాపీ మన నినాదం

మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం

వైసీపీ హయాంలో పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా

గూగుల్‌తో ఎంవోయూ గేమ్ చేంజర్

13న స్వర్ణాంధ్ర -2047 డాక్యుమెంట్ విడుదల

పాలనలో మరింత వేగం పెంచుదాం

రెండవ జిల్లాల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, డిసెంబర్ 11(రిపబ్లిక్ న్యూస్)::

రాష్ట్రంలో ప్రతి అధికారి పెత్తందారులా కాకుండా ప్రజాసేవకుడిలా పనిచేయాలని, 'పీపుల్ ఫస్ట్' అనేది మన విధానమని, 'హెల్తీ-వెల్తీ-హ్యాపీ' మన నినాదం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాల కలెక్టర్లతో అన్నారు. ప్రజా సమస్యలను ఒక అధికారిలా కాకుండా.. మానవతా కోణంలో చూడాలని చెప్పారు. ప్రజలతో మన ప్రవర్తన మర్యాద పూర్వకంగా ఉండాలని, మనం మంచి పనులు చేస్తే ప్రజలు కచ్చితంగా అభినందిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సమస్యలు తెలుసుకోవడం, ప్రజల వినతుల వేగంగా పరిష్కరించడం అధికారుల ప్రథమ ప్రాధాన్యాలుగా ఉండాలన్నారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు, 26 జిల్లాలకు చెందిన కలెక్టర్లతో రెండవ జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి గడిచిన 6 నెలల పాలనపైనా, భవిష్యత్ ప్రణాళికలపైనా చర్చించారు.

మార్పు మొదలైంది.. వెలుగులు చూస్తున్నాం :

ఆరు నెలల్లో మనమంతా రెండోసారి సమావేశం అయ్యామని అయితే మొదటి సమావేశానికి రెండవ సమావేశానికి స్పష్టమైన పురోగతి కనిపిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. మొదటి సమావేశం నాటికి రాష్ట్రంలో చీకట్లు నెలకొనగా, అవి మెల్లిగా పోయి రెండో సమావేశం కల్లా వెలుగు రావడం మొదలైందని చెప్పారు. సాధారణ పరిస్థితులు నెలకొన్న రాష్ట్రాన్ని నడిపించడం సులభంగానే ఉంటుందని, విధ్వంసం జరిగిన రాష్ట్రంలో పాలన సాగించాలంటే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. గత ప్రభుత్వం రూ. పది లక్షల కోట్ల పైనే అప్పులు-బకాయిలు మిగిల్చి వెళ్లడమే కాదు, రెండేళ్ల పాటు రాష్ట్రానికి వచ్చే నిధులను ముందుగానే వాడేసిందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వ యంత్రాంగానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని, సంక్షేమం-అభివృద్ధి వైపు వడిగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. గత పాలకులు పోర్టులు, సెజ్‌లు కూడా కబ్జా చేశారని.. ఇలా అన్నింటినీ ఒకొక్కటిగా సరిదిద్దుతున్నామని.. ఇందులో జిల్లాల కలెక్టర్లు చురుకైన పాత్ర పోషించాలని చెప్పారు. పీ 4 పాలసీ, జీరో పావర్టీ, ఉద్యోగాలకల్పన, జనాభావృద్ధి, జల సంరక్షణ, వ్యవసాయంలో పెట్టుబడి తగ్గించడం %-% రైతులకు లాభాలు పెంచడం.. తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని సూచించారు.

కూకటి వేళ్లతో సహా తొలగించండి :

గత ప్రభుత్వంలో భూ అక్రమాలు, లిక్కర్ మాఫియా, ఇసుక దోపిడీ, గంజాయి సాగు, డ్రగ్స్ సరఫరా, ఎర్రచందనం స్మగ్లింగ్, రేషన్ బియ్యం విదేశాలకు అక్రమ రవాణా.. ఇలా అన్ని మూలాల్లోకి మాఫియా వెళ్లిపోయిందని.., ఇప్పుడు వాటిని కూకటి వేళ్లతో సహా తొలిగించాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లపైనే ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఎక్కడా గత ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఆనవాళ్లు కనిపించకూడదని, ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసిన వారిని క్షమించొద్దని, విశ్వసనీయతను - నమ్మకాన్ని తిరిగి నిలబెట్టి రాష్ట్రానికి బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని ముఖ్యమంత్రి మార్గదర్శనం చేశారు.

నిరూపించుకునే అవకాశమిస్తున్నాం :

పాలనలో కూడా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' రావాలని, ప్రభుత్వ నిర్ణయాలను వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లాల కలెక్టర్లు ఒకరితో ఒకరు పోటీ పడితేనే ఫలితాలు ఆశించినట్టుగా వస్తాయన్నారు. మిమ్మల్ని మీరు నిరూపించుకునేందుకు అందరికీ అవకాశం ఇస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు. జిల్లాకు ఏడు నియోజకవర్గాలే ఉన్నందున పాలన సులభతరమేనని, మానవ వనరుల అభివృద్ధి నుంచి శాంతి భద్రతల అమలు వరకు అన్నింటా సమర్ధత చూపాలన్నారు. డబ్బులు లేవని అభివృద్ధి పనులు ఆపొద్దని, వినూత్నంగా ఆలోచించి ముందుకు సాగాలని, వచ్చే కలెక్టర్ల సమావేశం నాటికి పరిపూర్ణత రావాలన్నారు. పనిచేయని వాళ్లతో పనిచేయించాలని.. అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు చెప్పారు.

ఫలితాలు ఆలస్యమైనా కర్తవ్యం మరవొద్దు :

కొన్నిసార్లు ఫలితాలు వెంటనే రాకపోవచ్చని, అలా అని నిరుత్సాహ పడకుండా పనిచేస్తే ఎప్పటికైనా అనుకున్నది సాధిస్తామని... ఇటీవల ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనను ముఖ్యమంత్రి ఇందుకు ఉదహరించారు. లోకేష్ అమెరికా పర్యటన ఫలితంగా ఇప్పుడు రాష్ట్రానికి గూగుల్ వంటి సంస్థ విశాఖపట్నం రావాలని నిర్ణయించిందని చెప్పారు. ఇందుకు సంబంధించి బుధవారం గూగుల్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుందన్నారు. రాష్ట్రంలోని యువతతో సహా అందరికీ డిసెంబర్ 11 ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. గూగుల్‌తో ఎంవోయూ ద్వారా విశాఖపట్నం రూపురేఖలు మారి, రాష్ట్రానికి గేమ్ చేంజర్ అవుతుందన్నారు. డేటా సెంటర్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, సీ కేబుల్ వంటివి వస్తే ప్రపంచం చూపు విశాఖ వైపు ఉంటుందన్నారు. నాలెడ్జ్ సొసైటీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలి అనుకుంటున్నామని, ఆర్టీజీఎస్‌తో గూగుల్‌ని అనుసంధానం చేస్తున్నట్టు, ఇది ప్రభుత్వంలో పెద్ద మార్పు తీసుకువస్తుందని అన్నారు.

మారిన పరిస్థితులతో భారీగా పెట్టుబడులు :

అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిపై 7 శ్వేత పత్రాలు విడుదల చేశామని, 20 పాలసీలు తీసుకువచ్చామని.. ఇవన్నీ చూసి రూ. 4 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, వీటి ద్వారా 4 లక్షల ఉద్యోగావకాశాలు కలుగుతాయని వివరించారు. అమరావతి అభివృద్ధికి రూ. 31 వేల కోట్లు సమకూర్చామని, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.

పింఛన్ల పంపిణీలో మనదే రికార్డు :

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా 64 లక్షల మంది పేదలకు పింఛన్లు ఇస్తున్నామని, ప్రతీ ఏడాది 33 వేల కోట్లు ఇందుకోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. దీపం -2 కింద ఇప్పటికే 40 లక్షల సిలండర్లు పేద కుటుంబాలకు అందించామని అన్నారు. రాష్ట్రంలో 199 అన్న కేంటిన్లు ఏర్పాటు చేశామన్నారు. 43 వేల పాఠశాలల్లో కోటి 20 లక్షల మందితో నిర్వహించిన పేరెంట్స్ %-% టీచర్స్ మీటింగ్ విజయవంతమైందని, 16 వేలకు పైగా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

రెవెన్యూ సదస్సులతో శాశ్వత పరిష్కారం :

ప్రజల నుంచి మనకు వచ్చే వినతుల్లో అత్యధికంగా 60 శాతం భూసంబంధితమైనవే ఉంటున్నాయని అందుకే భూ సమస్యలు పరిష్కరించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని, ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్టును తీసుకువచ్చామని ముఖ్యమంత్రి చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు రెవెన్యూ సదస్సులను నామమాత్రంగా కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు పదే పదే అర్జీలు పట్టుకుని తిరిగే పరిస్థితి పోవాలని, బాధిత వర్గాలకు ఎలా న్యాయం చేయాలనేది అధికారులు ఆలోచించి పనిచేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ప్రస్తుతం పని చేస్తున్న విధానంతో మార్పు రాదని, తనకు వచ్చిన అర్జీని ఆర్డీవో తాసీల్దార్‌కు పంపితే సమస్య పరిష్కరించినట్లు కాదన్నారు. సంతృప్తికరమైన పరిష్కారం చూపితేనే ప్రజల నుంచి సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఎన్నిసార్లు తిరిగినా సమస్య పరిష్కారం కాకపోతే ప్రజల్లో వ్యతిరేకత మొదలు అవుతుందన్నారు.

సంక్రాంతి కల్లా రహదారుల మరమ్మతులు :

ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని, 48 గంటల్లో డబ్బులు జమ చేస్తున్నామని, ఐదేళ్లలో పాడైన రోడ్లన్నింటికీ మరమ్మతులు చేస్తున్నామని.. సంక్రాంతి కల్లా గుంతలు పూడుస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గూగుల్ సాయంతో విశాఖ ఏజెన్సీలో గంజాయి సాగును కనుగొన్నామని, సాయిల్ టెస్టింగ్, సాయిల్ హెల్త్ వంటి వాటికి కూడా టెక్నాలజీ సాయం తీసుకుంటామన్నారు.

స్వర్ణాంధ్ర: 2047 విజన్‌తో పాలన :

స్వర్ణాంధ్ర విజన్ %-% 2047ను ఈనెల 13న ఆవిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీ స్థాయిలో విజన్ రూపొందించామని దాని ఆధారంగా పాలన సాగాలన్నారు. 15 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు ఫలితాలు రాబట్టాల్సి ఉంటుందన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సహా, మంత్రులు హాజరయ్యారు.

రజకుల పై అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

-నందవరం శ్రీనివాసులు రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.హెచ్ సురేష్ రజక
-రాష్ట్ర ఆర్థిక మంత్రి, జిల్లా ఇన్చార్జి పయ్యావుల కేశవ్ కు వినతి
-రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, రజక రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ప్రధాన డిమాండ్.

నంద్యాల, డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):

నంద్యాల జిల్లాలో రజకుల భూములపై కబ్జాలకు పాల్పడుతున్న అగ్రవర్ణాల వారిని వదిలి పెట్టి, తిరిగి రజకుల పై రజకుల పై పోలీసు అధికారులు అక్రమ కేసులు పెడితే సహించేది లేదని ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి వ్యవస్థాపకులు నందవరం శ్రీనివాసులు రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.హెచ్ సురేష్ రజక పేర్కొన్నారు. బుదవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఏపి రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు నందవరం శ్రీనివాసులు రజక అధ్యక్షతన ఆర్థికశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి పయ్యావుల కేశవ్ కు వినతి పత్రాన్ని అందజేసి, రజకుల సమస్యలను విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర నాయకులు నందవరం శ్రీనివాసులు, సి.హెచ్ సురేష్ రజక మాట్లాడుతూ, గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రజకుల పై టీడీపీ నాయకుల పేరుతో పాశవిక దాడులు జరిగాయని, ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, అగ్రవర్ణాలకు చెందిన నాయకులు రాష్ట్రంలో రజక సామాజిక వర్గానికి చెందిన వారి భూములకు కబ్జాలకు పాల్పడుతూ, వారి భూములకు, ఇళ్లకు దారులు లేకుండా ఆక్రమణలకు పాలడుతున్నారని, నంద్యాల జిల్లాలో అత్యంత దారుణంగా రజకుల పై దాడులకు పాల్పడుతున్నప్పటికీ, పోలీసు అధికారులు రజకుల పైనే అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇక పై రజకుల పై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని తేల్చి చెప్పారు. రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ కు ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో రజకుల దాడులు, భుకబ్జాలు, పోలీసు అక్రమ కేసులు పెట్టడం వంటి సమస్యల పై వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. గత సాదారణ ఎన్నికల ప్రచారంలో టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

నాయుడు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చేంతవరకు తెలుగు దేశం పార్టీ రజకులకు అండగా ఉంటుందని హామి ఇచ్చారని,అధికారంలోకి వచ్చాక రజకుల పై దాడులు, పోలీస్ అక్రమ కేసులు పెట్టడం, రజకుల భూములపై కబ్జాలకు పాల్పడుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఆరోపించారు.కేవలం రజకుల ఓట్లను మాత్రమే ఉపయోగించుకుంటు న్నారని, అదికారంలోకి రాగానే రజకుల సంక్షేమం,అభివృద్ధి గురించి శాసనసభలో ఏ ఒక్క మంత్రి గాని,ఎమ్మెల్యే గాని మాట్లాడారా అని ప్రశ్నించారు. నిజంగా టీడీపీ నేతలకు చిత్త శు ద్ధి ఉంటే,రజకుల రాజ్యాంగ హక్కుగా రజక ఎస్సీ జాబితాలో చేర్చేందుకు, రజక రక్షణ చట్టాన్ని అమలు చేసేందుకు అసెంబ్లీలో బిల్లు పెట్టాలని కోరారు.

వరి పంటకోత ప్రయోగాలలో ఎకరానికి 40 బస్తాలు దిగుబడి..

-ఏవో పవన్ కుమార్.

వెలుగోడు డిసెంబర్ 11 రిపబ్లిక్ న్యూస్

వెలుగోడు మండలం బోయరేవుల గ్రామంలో ఏవో పవన్ కుమార్ పర్యవేక్షణలో వరి పంటకోత ప్రయోగాలు నిర్వహించడమైనది. వారు మాట్లాడుతూ గొర్ల కులాయి అనే రైతు పొలంలో పంట కొత్త ప్రయోగాలు నిర్వహించగా 5 ఐ5 చదరపు మీటర్లు 19.37 కేజీలు రాగా ఎకరానికి 40 బస్తాల దిగుబడి అంచనా వేయడమైనది. ఈ ఖరీఫ్ 2024న వరిలో దిగుబడులు చాలా ఆశాజనంగా ఉన్నాయని, ఎకరాకి 38 నుండి 41 బస్తాల దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అర్ఫత్, ఫ్యూచర్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రతినిధి కలీల్ అహ్మద్ వీఆర్ఏ సుందరయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా నుండి లిగిరి ప్రదక్షిణ (గిరివలం) కు వెళ్ళే భక్తులకు చిత్తూరు పోలీసు వారి ముఖ్య విజ్ఞప్తి.

తమిళనాడు జిల్లా, తిరువణ్ణామలైలో, ఈ ఏడాది కార్తీక మహా దీప ఉత్సవం 13.12.2024న జరగనుంది. ఈ మహా దీపాన్ని తిలకించడానికి మరియు పవిత్ర పర్వతం చుట్టూ గిరి ప్రదక్షిణ (గిరివలం) చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రతీ ఏటా భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు.

చిత్తూరు నుండి తిరువణ్ణామలైకు భారీ సంఖ్యలో భక్తుల రాకపోకలను సులభతరం చేయడం కోసం, కింది విధంగా స్పష్టమైన భద్రతా ఏర్పాట్లను తిరువన్నామలై పోలీసులు రూపొందించారు.

తాత్కాలిక బస్ స్టాండ్స్

చిత్తూరు మరియు తిరుపతి నుండి వెల్లూరు రోడ్ మీదుగా తిరువణ్ణామలైకి వెళ్ళే %ూూాాజ% బస్సుల కోసం రెండు ప్రత్యేక బస్ స్టాండ్స్ ను "తాయి మూగంబికా నగర్ మరియు %ూఖూ% నగర్ (దీపం నగర్ జంక్షన్ సమీపం, తిరువణ్ణామలై బైపాస్ రోడ్)" నందు ఏర్పాటు చేయడం జరిగింది.

కారు పార్కింగ్

చిత్తూరు నుండి వెల్లూరు రోడ్ ద్వారా తిరువణ్ణామలైకి వచ్చే కార్ల కోసం 13 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేశారు. 12.12.2024 ఉదయం 07:00 గంటల నుండి, కార్లను తిరువణ్ణామలై పట్టణంలోని వెంగిక్కల్ తేంద్రల్ నగర్ వరకు మాత్రమే అనుమతిస్తారు.

బస్ స్టాండ్స్ మరియు కార్ పార్కింగ్ స్థలాల మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి తిరువణ్ణామలై జిల్లా పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్ 9363622330 కు %ఔష్ట్రఘ్ఖజూజూ% లో "%ఎజుూూ%" అని పంపితే, గూగుల్ మ్యాప్ ద్వారా మార్గదర్శనాలు పొందవచ్చు. తద్వారా భక్తులు తాత్కాలిక బస్ స్టాండ్లు మరియు కారు పార్కింగ్‌లకు సులభంగా చేరుకోగలరు. తాత్కాలిక బస్ స్టాండ్స్ మరియు కార్ పార్కింగ్ స్థలాల నుండి తిరువణ్ణామలై నగరానికి ఉచితంగా ప్రైవేట్ మరియు ప్రభుత్వ బస్సులు అందుబాటులో ఉంటాయి.

భక్తులకు ముఖ్య సూచనలు:

1. రోడ్డు పక్కన ఎలాంటి వాహనాలను నిలుపరాదు. కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చెయ్యాలి.
2. భక్తులు క్యూలైన్ లను అనుసరించి ఆలయ అధికారులకు సహకరించాలి.
3. ఆలయ గోపురాల ముందు లేదా గిరివలం మార్గంలో ఎక్కడా కర్పూర దీపాలను వెలిగించరాదు.
4. భక్తులు తమ మొబైల్ ఫోన్లు, ఆభరణాలు మరియు ఇతర విలువైన వస్తువులను జాగ్రత్తగా సంరక్షించుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద వస్తువులను గమనిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ అధికారులకు లేదా %మీఎ అ ష్ట్రపశ్రీజూ ఎశీబ% బూత్ పోలీసులకు సమాచారం అందించాలి.
5. గిరివలం మార్గంలోని నీటి ప్రాంతాల్లోకి ప్రవేశించరాదు. గోపురాల దగ్గర లేదా గిరివలం మార్గంలో చెప్పులు విడవకుండా కేటాయించిన పాదరక్షల కేంద్రాలలో మాత్రమే జమచేయాలి.
6. గిరివలం మార్గంలో గ్యాస్ సిలిండర్లతో వంట చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. అడవి ప్రాంతాల్లోకి సంబందిత అధికారుల అనుమతి లేకుండా ప్రవేశించడం లేదా కొండ ఎక్కడం నిషిద్ధం.
7. భక్తులకు ఏవైనా ఆరోగ్య పరమైన సమస్యలు ఎదురైనపుడు తిరువన్నామలై పోలీసు వారు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల సహాయం పొందవచ్చు.

అత్యవసర పరిస్థితుల సమయంలో సంప్రదించవలసిన నంబర్లు:

- తిరువణ్ణామలై టౌన్ క్రైం పోలీస్ స్టేషన్: 04175-222303
- పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయం: 9498100431
- అత్యవసర సహాయం: 100
- జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 9159616263

జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్.

నంద్యాల ప్రతినిధి, డిసెంబర్ 12, రిపబ్లిక్ న్యూస్ ::

అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న నిర్మాణ పనులకు చెందిన కాంట్రాక్టర్‌కు చెల్లించే సొమ్ములో ఒక శాతం లేబర్ సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో లేబర్ సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించే అంశంపై సంబంధిత అధికారులతో జేసీ సమీక్ష నిర్వహించారు. కార్మికశాఖ జాయింట్ కమీషనరు బాలు నాయక్, ఉపకార్మిక కమీషనర్ వెంకటేశ్వర్లు, సహాయ కార్మిక కమీషనరు సి. బషీరున్నిసా బేగం, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు చెల్లించే సొమ్ములో ఒక శాతం లేబర్ సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయపరచుకుని సంబంధిత సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెప్పించుకుని డేటా బేస్ ఏర్పాటు చేసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి నిర్మాణ సంస్థ చట్టాన్నిననుసరించి విదిగా మీసేవ యందుగాని, ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవలసిందిగా సభ్యులను ఆదేశించారు. ప్రభుత్వ నిర్మాణ పనులు అమలు చేసే ప్రభుత్వ శాఖల అధికారులు, బిల్డింగ్ ప్లానులు అప్రూవల్ చేసే సంస్థలైన మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీరాజ్, ఏపీఐఐసీలకు చెందిన సంస్థలు ఒక శాతం లేబర్ సెస్ కార్మిక సంక్షేమ బోర్డుకు చెల్లించే అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు..

కలెక్టర్ల సదస్సులో జిల్లా కలెక్టర్.

అమరావతి, డిసెంబర్ 11, రిపబ్లిక్ న్యూస్ ::

వెలగపూడి ఏపీ సచివాలయంలోని ఫస్ట్ ఫ్లోర్ 5వ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం జిల్లా కలెక్టర్ల తో సమావేశం నిర్వహించారు. .కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

జూటూరు సాయిబాబా దేవాలయంలో జరిగిన గీతా జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు

పాములపాడు డిసెంబర్ 11 (రిపబ్లిక్ న్యూస్):-

పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామ శివార్లలో ఉన్న సాయిబాబా దేవాలయం నందు జరిగిన గీతా జయంతి కార్యక్రమంలో పీఠాధిపతులతో కలిసి ఎమ్మెల్యే గిత్త. జయసూర్య, నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు మాంద్ర.సురేంద్రనాథ్ రెడ్డి, ఏపీ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్-కడియం.వెంకటేశ్వర్లు యాదవ్, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ %ఉ% పాములపాడు మండల నాయకుడు జి. హరిప్రసాద్ యాదవ్,బిజెపి నాయకులు చల్ల.దామోదర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా పాల్గొని, ప్రసంగించారు.

పాములపాడు మండలంలోని, జూటూరు గ్రామం సిరిడిసాయి నాగ ఆశ్రమంలో సద్గురు రమణనంద స్వామి ఆధ్వర్యంలో గీత యజ్ఞం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్రలోని గురుసిదేస్వర స్వాములు ముఖ్యఅతిధిగా పాల్గొని, అనుగ్రహ సంభాషణ చేశారు. కృష్ణం వందే జగత్ గురు వని ప్రజలు గీతాచార్యుని బోధనలు గ్రహించాలని, మంచి కర్మ చెయ్యాలని, ప్రతిఫలం ఆశించకుండా పనిచెయ్యాలని, తల్లి తండ్రులను గౌరవించాలని, గురువులను పూజిన్చాలని పెద్దలమాట వినాలని, ఇటువంటి కార్యక్రమాలకు చేతనైనా సహాయం చెయ్యాలని చెప్పారు. రమణానంద స్వామి మాట్లాడుతూ లోకకళ్యాణం కోసం ఈ ఆశ్రమం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల.దామోదరరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి యజ్ఞలలో పాల్గొన్నడం పూర్వజన్మ సుకృతం చేసుకున్నావారవుతారన్నారు. అనంతరం భగవత్ గీత పుస్తకాలను దామోదరరెడ్డి, గురుసిద్వర స్వామి ల చేతుల మీదుగా భగవత్ గీత పుస్తకాలు ప్రజలకు పంచారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొని, స్వామి ఆశీర్వాధం తీసుకొన్నారు. ఇటువంటి దేవాలయాల పూజరులకు 12వేల రూపాయలు ఇచ్చే విధంగా చేస్తామని, ఎల్లవేళలా మీకు అండగా ఉంటామని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య తెలిపారు. మిట్టకందాల హీరాలల్ వారి బృందం సుమారు 10మంది చాలా చక్కగా యజ్ఞం జరుగడానికి సహకరించారు. మండలంలోని చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, మహిళభక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రాసాదవితరణ కార్యక్రమం జరిగింది. అనంతరం ఎమ్మెల్యేకు, ముఖ్య అతిథులకు, పీఠాధిపతులకు, నిర్వాహకులు

శాలువాలు కప్పి, పూలమాల మెడలో వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రామేశ్వర రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయి బ్రాహ్మణ సేవా సమితి నంద్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం.వెంకట రమేష్, వేణు యాదవ్,మిట్టకందాల భజన బృందం సభ్యులు, తదితర నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

మహిళల ఉజ్వల భవితకు కిషోరి వికాసం

- ఐసిడిఎస్ పిడి లీలావతి దేవి

బండి ఆత్మకూరులో కిషోరి వికాసం

ముగిసిన ఒక్కరోజు శిక్షణ

బండి ఆత్మకూరు, డిసెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):-

యుక్త వయసు బాలికలు, మహిళల భవితకు కిషోరీ వికాసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఐసిడిఎస్ పిడి లీలావతి దేవి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంలో కిషోరి వికాసం ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో దస్తగిరి, ఎంఈఓ యశోద, ఈవోపీఆర్డీ రామకృష్ణ వేణి, హెల్త్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి జూనియర్ కాలేజీ లెక్చరర్ శ్యామల, కేజీబీవీ ప్రిన్సిపల్ దాక్షాయని, పంచాయతీరాజ్ ఏఈ వెంకటరాముడు కార్యక్రమంలో పాల్గొని శిక్షణలో పాల్గొన్న గ్రామస్థాయి మహిళా సంరక్షణ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, నోడల్ టీచర్, అంగన్వాడి కార్యకర్తలు, జూనియర్ కాలేజీ నోడల్ లెక్చరర్, మోడల్ స్కూల్ నోడల్ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ముందుగా ఐసిడిఎస్ పిడి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తర్వాత వారు మాట్లాడుతూ ఆడపిల్లలకు ఉజ్వలమైన, ఆరోగ్యవంతమైన భవితకు కిషోరి వికాసం పునాది వేస్తుందన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న వరకట్న వేధింపులు, గృహహింస, బాల్య వివాహాలు వంటి సమస్యలు పునరావృతం కాకుండా మహిళలను చైతన్య పరచాలన్నారు. అలాగే చిన్నతనం నుంచి బాలికలు మోసపోకుండా అవగాహన కల్పించడం చాలా అవసరమన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ సందేశాన్ని వినిపించారు. అలాగే బాల్య వివాహాలు అరికడదాం అనే పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న మంత్రి టి.జి భరత్

అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 2వ జిల్లా కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ పాల్గొన్నారు.

దొంగతనం కేసులలో ముద్దాయిలు అరెస్ట్

నంద్యాల క్రైం, డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):

షికారి కమ్నూర్ , షికారి నానాసింగ్, షికారి అవర్ సింగ్ అను ముద్దాయిలను దొంగతనం కేసులో బుధవారం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. నందికొట్కూర్ టౌన్ యుపిఎస్ కు సంబంధించిన పాత ఇంటి తాళాలు పగుల గొట్టి దొంగతనం చేస్తున్న నేరస్తులపై సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డికి రాబడిన నమ్మకమైన సమాచారం మేరకు ఆత్మకూర్ డి.ఎస్.పి శ్రీ. రామాంజి నాయక్ ఆదేశాల మేరకు మధ్యాహ్నం 1-30 గంటల ప్రాంతంలో నందికొట్కూర్ టౌన్ ఊరి బయట ఉన్న సవారమ్మ గుడి దగ్గర కే.జి.రోడ్ పైన ముద్దాయిలను నందికొట్కూర్ టౌన్ యూపీఎస్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్సై చంద్ర శేఖర్ వారి సిబ్బంది సహాయంతో వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 55,000/- రూపాయల నగదు, రెండు తులాల ఒక బంగారు దండ, 15 తులాల ఒక జత వెండి పట్టీలు స్వాధీనం చేసుకొని ముద్దాయిలను నందికొట్కూర్ కోర్ట్ కు రిమాండ్ కు పంపడమైనది. పై ముద్దాయిలలో మొదటి ముద్దాయి అయిన షికారి కమ్నూర్ పైన పాత దొంగతనం కేసులు నందికొట్కూర్ మరియు కర్నూల్ 4 వ పట్టణ పోలీసు స్టేషన్ ల లో కలవు. మూడవ ముద్దాయి శీకారి అవర్ సింగ్ కూడా పాత నేరస్తుడు అతనిపై ఇప్పటి వరకు 14 దొంగతనం కేసులు కలవు. అదే విధంగా నందికొట్కూర్ పోలీసు స్టేషన్ నందు సస్పెక్ట్ షీట్ నెం.20 కలదు. దొంగలను పట్టుకోవడం లో దొంగ సొత్తు స్వాధీనం చేసుకోవడం లో కృషి చేసిన స్టేషన్ సిబ్బంది ఎస్సై చంద్ర శేఖర్ , ఏఎస్ఐ రామ చంద్ర, హెడ్ కానిస్టేబుల్ రమణ, పోలీసులు చెన్నయ్య, లక్ష్మి కుమార్, అబ్దుల్ బార్ క్యూఆర్‌టి సిబ్బంది, హోం గార్డ్ పరశు రామ్ లను ఆత్మకూర్ డిఎస్పి అభినందించడమైనది.

భూ సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం - తహసిల్దార్ పద్మావతి

బండి ఆత్మకూరు,డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):-

వివిధ స్థాయిలో ఉన్న ఆర్ఓఆర్ కేసులను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని బండి ఆత్మకూరు తహసిల్దారు పద్మావతి తెలిపారు. బుధవారం లింగాపురం, జిసి పాలెం గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆమె రైతులకు పలు సూచనలు చేశారు.భూ సమస్యలపై నమోదు అయిన ఆర్ఆర్ కేసులను రికార్డులను అనుసరించి పరిష్కరిస్తామని చెప్పారు. సమస్యను పరిష్కరించి బాధిత రైతులకు న్యాయం చేయకూరుస్తామని తెలిపారు. భూ సమస్యలను నేరుగా రెవెన్యూ సదస్సులో తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సులలో 15 మంది రైతుల నుండి దరఖాస్తులు వచ్చాయని అందులో 12 భూ కొలతల కోసం మరో మూడు దరఖాస్తులు ఆన్లైన్ నమోదు కోసం వచ్చాయని తహసిల్దార్ తెలిపారు. ప్రజల నుండి అందుకున్న వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పర్వీన్, వీఆర్వో ఈశ్వర్, గ్రామ సర్వేయర్ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

కత్తెర పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- మండల వ్యవసాయ అధికారిని స్వాతి

బండి ఆత్మకూరు, డిసెంబర్ 11,(రిపబ్లిక్ న్యూస్):-

మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవారం మండల వ్యవసాయ అధికారిని స్వాతి క్షేత్ర స్థాయిలో మొక్క జొన్న పైరును పరిశీలించారు. కత్తెర పురుగు (ఫాల్ ఆర్మీ వార్మ్) ఉధృతి ఎక్కువగా ఉందని గమనించి కత్తెర పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పారు.వాటి నివారణ కోసం ఇమామెక్టిన్ బెంజోయేట్ 5 శాతం, ఎస్ జి - 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి పిచికారి చేయాలని సూచించారు.లేదా క్లోరన్ ట్రానిలిప్రోల్ 18.5 శాతం -0.4 మీ.లీ ఒక లీటర్ నీటికి పిచికారి చేయాలి లేదా నోవలూరాన్ 5.25 శాతం ఎస్ జి ం ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.9 శాతం ఒక లీటర్ నీటికి ఎస్ జి - 1.5 మీ.లీ చొప్పున ఎకరాకు మొత్తం 200 లీటర్ల నీటిలో తగు మోతాదు పురుగు మందు కలిపి పిచికారి చేసిన యెడల సమర్థవంతంగా పురుగు ఉధ్ధతిని నియంత్రించవచ్చునని తెలిపారు. తర్వాత ఎన్ పి ఎస్ ఎస్ (నేషనల్ పెస్ట్ సర్వేలైన్స్ సిస్టమ్) యాప్ ను డైన్లోడ్ చేసుకొని తమ పైరు లో ఉన్నటువంటి పురుగుల నిర్ధారణ,నివారణ చర్యల గురించి తెలుసు కోవచ్చన్నారు.

కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పశు వైద్యాధికారిని డాక్టర్ అనూష పశు గణన సర్వేకి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ జంతువుల గణన సేకరణ పై సదస్సు

మహానంది, డిసెంబర్ 11, (రిపబ్లిక్ న్యూస్):

అటవీ జంతువుల గణన సేకరణ పై మహానందిలో పర్యావరణ కేంద్రం లో నీ అవగాహన సదస్సు నిర్వహించారు. అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మిశ్రా ఆధ్వర్యంలో నిర్వహించారు. అటవీ జంతువులకు సంబంధించి వివరాలు ఎలా సేకరించాలి మాంసాహార శాఖాహార జంతువుల కు సంబంధించి పాదముద్రలతో పాటు అవి విసర్జించే పెంటికలు వివరాలు సేకరించే విధానంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేంజర్లు రుద్రవరం శ్రీపతి నాయుడు నంద్యాల దినేష్ కుమార్ రెడ్డి, బండి ఆత్మకూరు జెడ్ ఎన్ నాజిర్ జ, చలమా ఉదయ్ దీప్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

ప్లాస్టిక్ వాడకం అనార్థం .. అర్థరహితం .. మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి...

(రిపబ్లిక్ న్యూస్):- ,భీమవరం :

ప్లాస్టిక్ వాడకం అనార్థం అర్థరహితమని, ప్రాణాంతక మని తెలిసి కూడా విపరీతంగా ప్లాస్టిక్ ను వినియోగించడం అవివేకమని భీమవరం మున్సిపల్ కమిషనర్ కె రామచంద్ర రెడ్డి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మార్కెట్ లోని సంత మార్కెట్ లో తనిఖీలు, ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ అవగాహన ఉండి కూడా ప్లాస్టిక్ ను వాడకం నిర్లక్ష్యమని, గుడ్డ సంచులను వాడాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజం మనందరి బాధ్యత అని అన్నారు. మానవతా ప్రసాద్ సౌజన్యంతో గుడ్డ సంచులను అందించారు. అనంతరం సంత మార్కెట్ నుంచి మారుతీ టాకీస్ సెంటర్ , కొత్త బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, అల్లు శ్రీనివాస్, మెప్మా కార్యకర్తలు వార్డు సెక్రటరీ లు పాల్గొన్నారు.

ఘనంగా పల్లె నా పల్లె ఫోక్ సాంగ్ లాంచ్

సూర్యాపేట టౌన్ డిసెంబర్ 12:

పల్లె నా పల్లె ఫోక్ సాంగ్ లాంచ్ సూర్యాపేట లో ఘనంగా జరిగింది. కలియుగ పట్నం లో హీరోయిన్ ఆయుషి పటేల్, ప్రముఖ ఎంటర్ప్రేనుర్ వెంకట్ యాదవ్, కార్పొరేటర్ గండూరి కృపాకర్ ముఖ్య అతిథి లుగా హాజరు ఐయ్యారు. ఈ పాటను జెర్రి పోతుల రవి రాసి నిర్మించారు. సురేష్ బొబ్బిలి మ్యూజిక్ అందించిన ఈ పాటను ఇమ్మడి అశోక్ పాడారు. చాలా మంది ప్రముఖులు హాజరైన ఈ కార్యక్రమం లో ఆయుషి పటేల్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. ఈ కార్యక్రమం లో ప్లేదండ రామిరెడ్డి, మౌనిక, ప్రశాంత్ కొంపెల్లి , సంతోష్, గోపి, వీరబాద్రం పాల్గొన్నారు.